ప్రజాశక్తి
మంగళవారం 10 సెప్టెంబర్ 2024
8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

సింగ్‌నగర్‌లోని కాలనీలో అధ్వానంగా ఉన్న పారిశుధ్యం

ముసిరిన సమస్యలు

• ముంపు ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం • పడకేసిన పారిశుధ్యం

వరదకు పాడైపోయిన సామాగ్రి

భోజనం కోసం బారులు తీరిన బాధితులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, విజయవాడ

వరద నుంచి బయటపడిన ప్రాంతాల్లో సమస్యలు ముసురుకుంటున్నాయి. అపరిశుభ్ర వాతావరణం, తీవ్ర దుర్గంధం, కలుషిత నీటితో ముంపు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ వైఎస్సార్ జక్కంపూడి కాలనీలో ప్రధాన, అంతర్గత రహదారులపై వరద నీరు తొమ్మిదో రోజు కూడా ప్రవహిస్తోంది. పాముల కాలువ వద్ద మైలవరం రోడ్డు ముంపులోనే ఉంది. వాహనాల రాకపోకలు పునరుద్ధరించలేదు. బుడమేరు పరివాహక ప్రాంతంలో వరద తాకిడికి గురైన కాలనీ ప్రజలను వరద కష్టాలు వీడటం లేదు. పునరావాస కేంద్రాల నుంచి కాలనీల్లోకి వచ్చిన వారికి తాగునీరు సక్రమంగా అందడం లేదని వాపోతున్నారు. ముంపుకు గురైన గృహాల్లో దుర్గంధంతో అక్కడ ఉండలేక కొందరు బంధువుల ఇళ్లకు తిరిగి వెళ్లిపోతున్నారు. బాధితులు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

వరద ప్రభావానికి వైఎస్సార్ జక్కంపూడి కాలనీలో జి ప్లస్ త్రీలో మొదటి అంతస్తులోని గృహాలన్నీ నీటిలో మునిగిపోయాయి. విద్యుత్ మీటర్లు, బ్లాకులకు నీటిని తోడే విద్యుత్ మోటార్లు పనికి రాకుండా పోయాయి. నీటిని ట్యాంకులకు తోడే పరిస్థితి లేకుండా పోయింది. కాలనీలోని 8,096 ప్లాట్లలో తాగునీటిని ట్యాంకర్లతో సరఫరా చేస్తున్నారు. తాగునీరు తమ దాకా సరఫరా అవడం లేదని, గంటల కొద్దీ ఎదురుచూస్తున్నా బిందెడు నీళ్లు దొరకడం లేదని కాలనీలోని 220, 221 బ్లాకులకు చెందిన వీర్ల ఏడుకొండలమ్మ, కె.లక్ష్మి వాపోయారు. కాలనీలోని రోడ్డుపై పెద్ద సంఖ్యలో బిందెలు రోడ్డుపై (మిగతా 2లో)

విషజ్వరాలు విజృంభణ

• ఇద్దరు చిన్నారులు మృతి • ముంపు ప్రాంతాల్లో అరకొర వైద్యసేవలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, విజయవాడ

వరద ముంపు వీడిన వెంటనే విజయవాడలోని పలు ప్రాంతాల్లో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. వరదల నేపథ్యంలో ప్రబలిన విష జ్వరాలతో ఎన్‌టిఆర్ జిల్లాలో ఇద్దరు మరణించారు. విజయవాడ రాజరాజేశ్వరిపేటకు చెందిన రొట్టా తన్విత (3), మండల కేంద్రమైన ఇబ్రహీంపట్నంలో పాలపర్తి జాన్‌వెస్లి (12) మృతిచెందారు. డయేరియా, మలేరియా, చికెన్‌గున్యా తదితర విషజ్వరాలు రోజురోజుకు పెరిగిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జక్కంపూడి కాలనీ నేటికీ వరద నీటి మధ్యలోనే ఉంది. ఇళ్లల్లోని (మిగతా 2లో)

జక్కంపూడిలో అంధకారం

• పాడైపోయిన మీటర్లు, ప్యానల్ బోర్డులు
• విద్యుత్ మరమ్మతు పనుల్లో 400 మంది కార్మికులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, విజయవాడ

ముంపు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లేక కాలనీలు అంధకారంలో మగ్గుతున్నాయి. వైఎస్సార్ జక్కంపూడి కాలనీ తొమ్మిదో రోజు విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు నోచుకోలేదు. కాలనీ వాసులు చీకట్లోనే కాలం వెల్లదీస్తున్నారు. ఈ కాలనీలో జి ప్లస్ త్రీ ప్లాట్లలో గ్రౌండ్ ఫ్లోర్ పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. ఈ ఫ్లోర్ మెట్ల వద్ద ఉండే 8,096 మీటర్లు, ప్యానల్ బోర్డులు, కాలనీకి అవసరాలకు ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్, వైరింగ్ దెబ్బతింది. వీటి విలువ రూ.50 లక్షలకుపైగా ఉంటుందని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పనికిరాకుండా పోయిన విద్యుత్ వైర్లను పునరుద్ధరించాల్సిన పరిస్థితి (మిగతా 2లో)

బాధితులందరినీ ఆదుకుంటాం

ముంపు ప్రాంతాల పర్యటనలో సిఎం చంద్రబాబు

ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సిఎం

వార్త మెయిన్‌లో

సాయం క్షేత్ర స్థాయికి చేరాలి

• సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు
• మరో నాలుగు నిరంతర ఆహార పంపిణీ కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ

వాంబేకాలనీలో భోజన కేంద్రం వద్ద బారులు తీరిన బాధితులు

వరద నీరు తగ్గినా, మురికి నీటిలోనే బాధితులు ఉన్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. పలు రోడ్లపై ఇంకా మురుగునీరు ఉందని, కలుషిత నీరు, దుర్వాసనతో వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. బుడమేరు ముంపు ప్రాంతాలైన న్యూ రాజరాజేశ్వరి పేట, వాంబే కాలనీ, ప్రజాశక్తి నగర్, అజిత్ సింగ్ నగర్ తదితర ప్రాంతాల్లో బుధవారం సిపిఎం నేతలు పర్యటించి బాధితులను పరామర్శించారు. ఈసందర్భంగా బాబూరావు మాట్లాడుతూ పలు ఇళ్లల్లో పొయ్యిలు వెలగడంలేదన్నారు. కట్టు బట్టలే తప్ప ఏమీ లేక సామాన్యుల అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సాయం క్షేత్రస్థాయికి చేరడంలేదన్నారు. ఈ నేపథ్యంలో బాధితులకు బియ్యం, నిత్యవసరాలే కాదు, ఇంటికి కావాల్సిన సామాగ్రి వెంటనే (మిగతా 2లో)

వర్షాలు, వరద బాధితులను ఆదుకోండి

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

సమావేశంలో మాట్లాడుతున్న నరసింహారావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

బుడమేరు, కృష్ణానది వరద, అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ఇళ్లు కోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు కోరారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల 30వ తేదీ నుండి కురిసిన భారీ వర్షాలు, బుడమేరుకు వచ్చిన వరదల వల్ల గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, నందివాడ, పెదపారుపూడి తదితర మండలాల్లో రైతులు వేలాది ఎకరాల్లో వరి పైరు నష్టపోయారన్నారు. భారీ వర్షాల వల్ల కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన, గూడూరు, మచిలీపట్నం, మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి మండలాల్లోని రైతులకు అపారనష్టం వాటిల్లిందన్నారు. వరికి ఇప్పటికే ఎకరానికి రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టి ఉన్నారని, వారం రోజులుగా నీటిలో మునిగి ఉండటం వల్ల వరి పైరు పనికి వచ్చే అవకాశం లేదని చెప్పారు. కృష్ణానది వరదల వలన కృష్ణా పరివాహక ప్రాంతాల్లోని పెనమలూరు, కంకిపాడు, తోట్లవల్లూరు, పమిడిముక్కల, ఘంటశాల, చల్లపల్లి, మోపిదేవి, అవనిగడ్డ, నాగాయలంక మండలాల్లో వాణిజ్య పంటలు పసుపు, కంద, అరటి, బొప్పాయి, తమలపాకు, మినుము పంటలు, మోపిదేవి మండలంలో కొద్ది రోజులలో చేతికి వచ్చే పట్టు పురుగుల పంట పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయన్నారు. వాణిజ్య పంటలకు ఇప్పటికే ఎకరానికి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టి ఉన్నారని, దీనికి అదనంగా ముందస్తు కౌలు రూపంలో 35 నుండి 50 వేల రూపాయల వరకు చెల్లించారని చెప్పారు. జిల్లాలో అనేక ప్రాంతాలలో ఇళ్లు మునిగిపోయి, వస్తువులు పాడైపోయి ఇబ్బంది పడుతున్నారన్నారు. పశువులకు వరిగడ్డి కూడా దొరకని పరిస్థితి నెలకొందన్నారు. లంకగ్రామాల్లో పశువులు చనిపోయాయని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ఎన్యుమరేషన్ చేసి రైతులను, కౌలు రైతులను, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంటల బీమా ప్రభుత్వమే ఉచితంగా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బుడమేరు, కొల్లేరులో ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వరావు, రైతు సంఘం నాయకులు యద్దనపూడి మధు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

విషజ్వరాలు విజృంభణ

వరద నీరు బయటకుపోయినా అంతర్గత రహదారులు, ప్రధాన రహదారులపై వరద నీరు ప్రవహిస్తూనే ఉంది. కాలనీలో అపరిశుభ్రత వాతావరణం తిష్ట వేసింది. దోమలు విజృంభిస్తున్నాయి. మంచినీరు, ఆహారం లేక వైఎస్ఆర్ జక్కంపూడి కాలనీ వాసులు విషజ్వరాలతో మంచం పట్టారు. ప్రతి ఇంట్లో ఒకరో ఇద్దరో విషజ్వరాలతో బాధపడుతున్నారు. వ్యాధులు విజృంభించి గత పది రోజుల నుంచి జక్కంపూడి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అత్యవసరంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి వైద్యసేవలు అందించాల్సిన జిల్లా వైద్యాధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకుండా మొక్కుబడిగా జ్వరాలకు మందులు పంపిణీ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని కాలనీలోని 137వ బ్లాక్‌లోని జిఎఫ్ 6 నివాసి షేక్ కరిష్మా ఆందోళన వ్యక్తం చేశారు. చికెన్‌గున్యాతో గత వారం రోజుల నుంచి ఇబ్బంది పడుతున్నా ఏ ఒక్కరూ పట్టించుకోలేదని, అధికారులెవరూ ఇటువైపు రాలేదని కనకమ్మ అనే బాధితురాలు వాపోయింది. ప్రతి బ్లాక్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో వరద నీరు బయటకు పోయినా పెద్ద ఎత్తున బురద పేరుకుపోయి, ఇళ్లల్లో నుంచి కొట్టుకొచ్చిన వ్యర్థాలు, చెత్తాచెదారంతో దుర్వాసన మధ్య ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని బాధితులు వాపోతున్నారు. అపరిశుభ్ర వాతావరణం వల్ల విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని అభిరామ్ అనే జ్వరపీడితుడు చెప్పారు. ఇలా అనేక మంది జ్వర పీడితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక వైపున జోరున వర్షాలు, మరొక వైపున ఎగువ ప్రాంత బుడమేరు, పాముల కాలువ నుంచి వస్తున్న వరద నీటితో జక్కంపూడి కాలనీ మొత్తం బురదమయంగా తయారైంది. ఇదే విధంగా నగరంలోని వాంబేకాలనీ, కండ్రిక, శాంతినగర్, సుందరయ్యనగర్, ప్రకాష్ నగర్ తదితర వరద ప్రాంతాల్లో ఎక్కడ ప్రజలను కదిలిచ్చినా జ్వరాలు విపరీతంగా ఉన్నాయని చెబుతున్నారు. తక్షణం ప్రభుత్వం ఎక్కడికక్కడ వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి జ్వరపీడితులకు చికిత్స అందించాలని వరద ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

జక్కంపూడిలో అంధకారం

ఏర్పడింది. మరమ్మతు చేయడానికి విద్యుత్ అధికారులు, ప్రకాశం, గుంటూరు, ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలకు చెందిన 400 మంది కార్మికులను తీసుకువచ్చారు. కాలనీకి అవసరాలకు ఉపయోగించే సబ్ స్టేషన్‌ను మరమ్మతులు పూర్తి చేశారు. 72 బ్లాకుల్లో మీటర్లు, బోర్డులు అమర్చారు. తొమ్మిది రోజులుగా కాలనీలో విద్యుత్ సరఫరా లేకపోవడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీపాలు, క్యాండిల్స్ ఇవ్వలేదని, చీకట్లోనే మగ్గాల్సి వస్తోందని జిఎఫ్ 6 ప్లాటుకు చెందిన చల్లా నాగమణి వాపోయారు. త్వరగా విద్యుత్ పునరుద్ధరించాలని కాలనీలో పలువురు కోరుతున్నారు.

విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు
పి.హరిబాబు, ఇఇ, గుణదల

కాలనీలో విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం. 400 మంది కార్మికులు మరమ్మతులు చేస్తున్నారు. సబ్ స్టేషన్ మరమ్మతు చేశాం. 72 బ్లాకుల్లో మీటర్లు, బోర్డులు మార్చి విద్యుత్ పునరుద్ధరించాం. త్వరలోనే మిగిలిన బ్లాకుల్లోనూ మీటర్లు, బోర్డులు మార్చి విద్యుత్ అందిస్తాం. ఒకటి రెండు రోజుల్లోనే వీధి దీపాలను పునరుద్ధరిస్తాం.

ముసిరిన సమస్యలు

దర్శనమిస్తున్నాయి. అనేక మంది కాలనీ వాసులు బిందెల వద్ద మంచినీటి కోసం పడిగాపులు పడుతున్నారు. జి ప్లస్ త్రీ బ్లాకుల్లో 2,008 ప్లాట్లు కింద వరుసలో ఉంటాయి. ఈ ప్లాట్లు ఎనిమిది రోజుల పాటు పూర్తిగా నీట మునిగి ఉన్నాయి. సోమవారం నీటి ముంపు నుంచి బయటపడ్డాయి. బంధువుల ఇళ్లకు వెళ్లిన 241 బ్లాకుకు చెందిన దీప్తి ప్రసన్న, 242 బ్లాకుకు చెందిన కొమ్మాజీ ముంపు తగ్గిందని ప్లాటుకు చేరుకున్నారు. ప్లాటులోని ఫ్రిజ్, కూలర్, మంచం, పరుపు, ఫ్యాన్‌లు, దుస్తులు, ఇతర సామాగ్రి వరద పాలయ్యాయని వాపోయారు. ఒక్కొక్కరికి రూ.లక్ష నుంచి లక్షన్నర వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈ ప్లాట్లలో ఉండే అందరి పరిస్థితి ఇలాగే ఉంది. సామాగ్రి పనికి రాకుండా పోవడంతో పాటు వరద ముంపుకు గురైన ప్లాట్లల్లో దుర్గంధం వస్తోందని ఉండలేక భవానీపురంలోని బంధువుల ఇళ్లకు వెళ్లిపోతున్నట్లు 233 బ్లాకుకు చెందిన శ్రీరావమ్మ తెలిపారు. ఇంట్లో వంట చేసుకునే పరిస్థితి లేదని, ప్రభుత్వం నిత్యావసర సరుకులు పంపిణీ చేయలేదని, దాతల సాయంతోనే కడుపు నింపుకుంటున్నామని 184 జిఎఫ్ 5కు చెందిన షేక్ సైదావలి తెలిపారు. వరద ముంపుకు గురైన ఈ కాలనీలోని ప్రజలంతా ఇలా సమస్యలతో బాధపడుతూ ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

సాయం క్షేత్ర స్థాయికి చేరాలి

ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికీ ఆర్థిక సహాయం చేయాలని కోరారు. మోటర్లు చెడిపోయి ఇళ్లు శుభ్రం చేసుకోవడానికి నీరు లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. పనుల్లేక, చేతిలో చిల్లి గవ్వలేక ఆహారం కోసం, సహాయం కోసం బాధితులు రోడ్లపై ఎదురుచూస్తున్నారని వివరించారు. ఇంటింటికీ సహాయం అందడం లేదని, బాధితులు దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. వాస్తవ పరిస్థితులు గమనించి, ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని, అంచనాల అనంతరం పూర్తి సహాయం చేయాలని కోరారు. ఈ పర్యటనలో సిపిఎం నేతలు బి.రమణారావు, కె.దుర్గారావు, టి ప్రవీణ్, సి.హెచ్.శ్రీను, కష్ణమూర్తి, కళ్యాణ్ , వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం పంపిణీ కేంద్రాలు పెంపు

వరద బాధితుల సహాయార్థం సిపిఎం ఆధ్వర్యాన సోమవారం విజయవాడలో మరో నాలుగు నిరంతర ఆహార పంపిణీ కేంద్రాలను ప్రారంభించారు. ఇప్పటికే అజిత్‌సింగ్‌నగర్ ఫ్లైఓవర్డు, వాంబేకాలనీ ఈ కేంద్రాలను ప్రారంభించగా, కొత్తగా నాలుగు కేంద్రాలను ప్రారంభించారు. సెంట్రల్ నియోజకవర్గంలోని న్యూ రాజరాజేశ్వరిపేట, పాయకాపురం, కృష్ణాహోటల్ సెంటర్, పశ్చిమ నియోజకవర్గంలోని ఊర్మిళ సుబ్బారావు నగర్లలో ప్రారంభించారు. అలాగే గత ఐదు రోజుల నుండి మొగ్గలరాజపురం కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో బాధితులకు భోజన పంపిణీ, సహాయ శిబిరం సాగుతోంది. మొగ్గలరాజపురం కేంద్రంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, జిల్లా కార్యదర్శి జి.నటరాజు , డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి క్రాంతికుమార్ , సిపిఎం నాయకులు పి మురహరి, పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, ప్రజా సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు. వంటలను సిపిఎం రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు పరిశీలించారు. మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు పర్యవేక్షిస్తున్నారు.

CHANGE OF NAME

I, Valluru Padma W/o.Valluru Subbarao (old name) Resident of D.No.48-4-20/1, Ashoka Gardens, Gunadala,Vijayawada,Andhra Pradesh-520004. My Name has been changed to Valluru Padmavathi, W/o.Valluru Subba Rao (New name) .Hereafter my name is known as Valluru Padmavathi, W/o.Valluru Subba Rao.

ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి

కోడూరు మండలం కోడూరు గ్రామానికి చెందిన సనక యశ్వంత్ సన్నాఫ్ శ్రీరాంబాబు అను నేను సెప్టెంబర్ 1 వ తేదీన కోడూరు లోని మా ఇంటి దగ్గర నుంచి మెయిన్ రోడ్డు వద్ద గల జిరాక్స్ షాపుకు నా పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకుని జిరాక్స్ నిమిత్తం వస్తుండగా మార్గ మధ్యలో పోయినవి. నా ఒరిజినల్ సర్టిఫికెట్స్ దొరికిన వారు ఈ ఫోన్ నెంబర్ కు 9866921472 గాని లేదా మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ గాని సమాచారం ఇవ్వవలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు,
సనక యశ్వంత్
కోడూరు మండలం, కృష్ణాజిల్లా
సెల్ నెం .9866921472

ఒరిజినల్ సవరణ దస్తావేజు పోయినది

ఉయ్యూరు మండలం, పెద ఓగిరాల గ్రామం రీ. సర్వేనెం.251/1లో యం. 0-78 సెంట్లు మరియు 5. సర్వే, నెం. 252/2లో యం. 0-22 సెంట్లు వెరశి యం. 1-00 సెంట్లు వ్యవసాయ భూమికి సంబంధించిన ఒరిజినల్ సవరణ దస్తావేజు నంబరు 748/2012 సవరణ దస్తావేజు ఒరిజినల్ కాపీని తీసుకుని 25-08-2024వ తేదీన పెద ఓగిరాల గ్రామంలో హరిజనవాడలో మా ఇంటి వద్ద నుండి పెద ఓగిరాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి వెళ్ళుచుండగా మార్గమధ్యములో పోయినది. సొసైటీకి వెళ్ళిన తరువాత గమనించిన నేను వెంటనే వెళ్ళిన ప్రాంతములో వెతికియున్నాను. ఆ సమయంలో కనిపించిన వారిని సవరణదస్తావేజు పోయిన విషయం. అడిగియున్నాను. అప్పటి నుండి ఈరోజు వరకు పై తెలిపిన ఒరిజినల్ సవరణ దస్తావేజు కనిపించి యుండలేదు. కావున తమరు నాయందు దయవుంచి, ఒరిజినల్ సవరణ దస్తావేజును వెతికించి ఇప్పించ వలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు
బందెల సుబ్బారావు
సెల్ : 9948838999

అభ్యంతర ప్రకటన

కోడూరు మండలం, కోడూరు గ్రామానికి చెందిన శ్రీపాద వెంకటేశ్వరరావు s/o సుబ్బారావు సంబంధించిన కోడూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని 1133/1లో 2.94 సెంట్లు 898/2B లో 36 సెంట్లు, 898/2C లో 1.38 సెంట్లు, భూమి కలదు. ఈ భూమికి సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకం కొరకు తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసినారు. పైతెలిపిన నెంబర్‌లలో భూమికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వారం రోజుల్లో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది.

ఇట్లు,
తహశీల్దార్ కార్యాలయం,
కోడూరు మండలం, కృష్ణాజిల్లా.

నోటీసు
మహారాజశ్రీ అవనిగడ్డ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు
ఇ.పి. నెం. 47/2019 ఇన్
ఒ.యస్.నెం. 136/2014

బిట్విన్:
మట్టా ఆంధ్రజ్యోతి ....డి.హెచ్.ఆర్.
అండ్
చెొటపల్లి జయ ప్రకాశరావు & 2 అదర్స్...జె.డి.ఆర్స్
జె.డి.ఆర్స్ 1 & 2 :
1) చెొటపల్లి జయ ప్రకాశరావు, (1వ జె.డి.ఆర్.) తండ్రి హైజాక్, డోర్.నెం. ఆర్.టి.ఐ. 18/16, కుర్నేశ్ నగర్, నియర్ మ్యాంగో మార్కెట్, విజయవాడ, యన్.టి.ఆర్. జిల్లా - 520 001.
2) చెొటపల్లి విజయ లక్ష్మి, (2వ జె.డి.ఆర్.), భర్త కుల్రా వీరేశలింగం, 8వ వార్డు, అవనిగడ్డ గ్రామం, అవనిగడ్డ మండలం, కృష్ణా జిల్లా - 521 121.

పై నెంబరు గల ఇ.పి. ని డి.హెచ్.ఆర్. గారు జె.డి.ఆర్స్ పై నెంబరు గల దావాలోని ఐ.ఎ.లో గార్నిషీ గారి వద్ద అటాచ్ అయి ఉన్న మొత్తమును దావా ఎకౌంటుకు సెండ్ ఫర్ అయి వచ్చుటకు ఇ.పి. దాఖలు చేయగా సదరు ఇ.పి. లో జె.డి.ఆర్స్ 1 & 2 లకు నోటీసు నిమిత్తం డి.17-09-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున సదరు జె.డి. ఆర్స్ 1 & 2 లు ఆ రోజు ఉదయం 10:30 ని॥ లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేదా లాయరు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చవలెను. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి అనుమతితో ....

డి.హెచ్.ఆర్స్ తరుపు న్యాయవాది
(శ్రీ బిడే వెంకట శేషగిరి రావు,
ఎమ్.ఎ., ఎల్.ఎల్.బి.,
న్యాయవాది,
అవనిగడ్డ - 521 121.
సెల్ నెం: 7396364622.
అవనిగడ్డ,
ది. -09-2024

ప్రకటన

నా క్లయింటున్నూ ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, మహంతిపురం, మస్తాన్‌వీధి, డోర్ నెం. 7-9-32రు కాపురస్తుడైన లేటు తూనుగుంట్ల గోపాలరావు గారి కుమారుడు తూనుగుంట్ల వెంకట నాగ సుబ్రహ్మణ్యం గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని విజయవాడ మహంతిపురం, అప్పలస్వామి వీధి, డోర్ నెం. 9-43-19బి కాపురస్తులైన 1) షేక్ బాషా గారి భార్యయైన షేక్ నసీమా 2) లేటు షేక్ నాసర్ గారి కుమారుడైన షేక్ ఫారూక్ గారు మరియు విజయవాడ, మహంతిపురం, అబ్దుల్ ఖాదర్ వీధి, డోర్ నెం. 7-6-32 కాపురస్తుడైన అబ్దుల్ ఖదీర్ గారి కుమారుడు 3) అబ్దుల్ ఖయ్యూమ్ గార్ల వద్ద నుండి క్రయము పొందుటకు నిర్ణయించుకొని వున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు విక్రయమును గూర్చి ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన తేది లగాయతు 7 రోజుల లోగా తగు ఆధారాలతో దిగువ అడ్రస్సునకు రిజిష్టరు పోస్టు ద్వారా అభ్యంతరములు తెలియపరచ గలరు. గడువు కాలము తదుపరి వచ్చేది అభ్యంతరములు పరిగణనలోనికి తీసుకొన బడవు.

షెడ్యూలు

ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకాలవిజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ టౌన్, మహంతిపురం, అప్పలస్వామి వీధిలోని ఆస్తికి మున్సిపల్ వార్డు నెం. 13/1రు, ప్రస్తుత వార్డు నెం. 9రు, రెవిన్యూ వార్డు నెం. 4, బ్లాకు నెం.1, యన్.టి.యస్.నెం. 11/బిరు, టి.ఎస్.ఆర్.సర్టిఫికెట్ ప్రకారము ఎన్.టి.ఎస్ నెం. 300, బ్లాకు నెం. 3రు, ప్రస్తుత మున్సిపల్ పన్ను రశీదు ప్రకారము పాత అసెస్మెంటు నెం.10457బి, న్యూ అసెస్మెంటు నెం. 70441, డోరు నెం. 9-43-19బి/1రు, డోరు నెం. 9-43-19బి/2రు, డోరు నెం. 9-43-19బిరు, డోరు నెం. 9-43-19ఎ ర్లు ఏకఖండంగా గల దాఖలా స్థిరాస్తికి హద్దులు
తూర్పు : ఖాదర్ వలి గారి ఆస్తి కొంత, ముప్పల శ్రీరామమూర్తి గారి ఆస్తి కొంత
దక్షిణం: కల్యన్ గారి ఆస్తి
పడమర: అబ్దుల్ వగైరాల ఆస్తి
ఉత్తరం: సందు దారి కొంత మరియు షంషుద్దీన్ గారి ఆస్తి కొంత
యీ నాలుగు హద్దుల మధ్య చ.గ. 124-0లు లేక చ.మీ. 103-68ర్లు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ ఇందలి గ్రౌండ్, ఫస్టు ఆర్.సి.సి. కట్టడముతో సహాయున్నూ సదరు ఇంటికి సంబంధించిన యావద్విశ్వ కలప వగైరా సామానులతో సహాయున్నూ ఇందలి లైటిన్, బాత్రూమ్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ సర్వీసు కనెక్షన్, దాని సెక్యూరిటీ డిపాజిట్తో సహాయున్నూ, ఇందలి మున్సిపల్ పంపు, వగైరా యావత్తు వసరుతో సహాయున్నూ, మరియు సదరు ఆస్తిపై మాకు గల యావత్తు యాజమాన్య హక్కులతో సహా.
తేది : 9-9-2024

ముప్పల జయప్రకాష్,
న్యాయవాది,
డోర్ నెం. 9-43-20, అప్పలస్వామి వీధి,
మహంతిపురం, విజయవాడ-1.
సెల్ నెం : 98480 75114.

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE, KRISHNA, MACHILIPATNAM
I.A. 210/2021 IN I.A. 145/2020 IN I.A. 164/2019 IN O.S. 70/2018

Between :
Goli Sukanya ..... Petitioner / Plaintiff
Vs
Sangisetti Seetharavamma & others .... Respondents / Defendents

టు,
శ్రీమతి చలసాని వెంకటరమణ, భర్త : మహేంద్ర శేషగిరిరావు, డోర్ నెం. 2-231/1, కూచిపూడి, బార్లపూడి రోడ్డు, చంటిగారి మిల్లు సందు, మొవ్వ మండలం, కృష్ణాజిల్లా.

పిటీషనరు తన ఫైనల్ డిక్రీ పిటిషన్ **I.A. 164/2019**లో వేరొక ఆస్తిని కలుపమని దాఖలు చేసిన పిటీషన్ **I.A. 145/2020** లో మిమ్ములను పార్టీగా చేర్చమని దాఖలు చేసిన పిటీషన్ **I.A. 210/2021**లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అందని కారణముగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు పంపుతున్నాను. కావున మీరు స్వయంగా గానీ లేక ప్లీడరుగారి ద్వారా గానీ పై కోర్టుకు ది. 13-9-2024 నాడు ఉదయం 10-30 గం.లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచవలయును. లేనిచో మీ పరోక్షమున మీకు వ్యతిరేకంగా ఆర్డరు జారీ చేసెదరు.
(బై ఆర్డర్)

మచిలీపట్నం,
ది.8-9-2024

ఇట్లు
కె.సత్యనారాయణమూర్తి
పిటీషనరు / వాది తరపు ప్లీడరు.

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT KAKINADA(MACT)
M.V.O.P.No.33 / 2020

Between:
Tummalapalli Swamy ...Petitioner
and
Tillari Murali Krishna and others ... Respondt's

To.
2nd Respondt
NAP Logistic Represented by Managing Director Nukavarapu Srinivas Rao, D.No.7-119, Opposite APSRTC Bus Stand, Kanchikacheral Krishna, Krishna District. A.P.521180. Owener of Lorry bearing No. AP16TY-4089.

పై నంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారా ద్వారాను పోస్టల్ వారా ద్వారాను ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.18-09-2024 తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం.10-30ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల పై పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

AYALURI VENKATARAMARAO
Advocate,Kakinada
9848093083

ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం, ఎనికెపాడు గ్రామం కొడాలి వారి వీధి డోర్ నెం. 3-62 నివాసి అయిన చెన్నుపాటి శ్రీ వెంకట హనుమాన్ బాబుకి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలోని గుణదల గ్రామం తాలూకు రీ సర్వే నెంబర్ 375/1బి తాలూకు ఆస్తికి సంబంధించి విజయవాడ, గుణదల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గా పేరు 34/1999 గా రిజిస్టర్ కాబడి యున్నది. ఈ దస్తావేజుకు సంబంధించి లింక్ డాక్యుమెంట్ అనగా జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ విజయవాడ వాస్తవ్యులు యలమంచిలి రామమోహన రావు గారి పేరున ఉన్నది. విజయవాడ సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నెంబర్ 704/1986 గా రిజిస్ట్రేషన్ కాబడి ఉన్నది. ఈ లింక్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఒరిజినల్ డాక్యుమెంట్ బైకులో పెట్టుకుని జిరాక్స్ నిమిత్తం గన్నవరం మూడు బొమ్మల సెంటర్లోని జిరాక్స్ షాపు వద్దకు వెళుతుండగా 05.09.2024న మార్గం మధ్యలో జారిపోయినది. ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్‌నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరు.

ఇట్లు
చెన్నుపాటి శ్రీ వెంకట హనుమాన్ బాబు
ఎనికెపాడు, విజయవాడ రూరల్ మండలం
సెల్ నెం. 9849557772

IN THE COURT OF THE HON'BLE MACT CHAIRMAN-CUM-CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
MVOP 1045 OF 2024

Between:
Bikesh Kumar Singh ...Petitioner
And
My Home Constructions Pvt Ltd and others ...Respondents

To
SK Silar Miya S/o Mohiddin, Age: Major, Occ: Driver of the crime vechile, R/o: Chitalatoppu, Seetharampuram, Jaggayyapet Mandal, NTR District, Andhra Pradesh-521175.
-R3

NOTICE

Please take notice that the above MVOP No.1045 of 2024 is filed against you and others for grant of compensation and the above case is posted for your appearance on 04-10-2024 at 10.30 a.m. in person or by an advocate, failing which the case will be decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//

T Shyam Sunder
Advocate,
Plot No.7, Phase-IV,
Vanasthalipuram,
Hyderabad-500070
Cell: 9704770735

బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

గన్నవరం మండలంలో హెల్పింగ్ హ్యాండ్స్ సాయం

చల్లపల్లి మండలంలో బాధితులకు సరుకులు అందిస్తున్న దృశ్యం

గుడివాడలో వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం : విపత్తు క్లిష్టమైన పరిస్థితులలో ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు ప్రతి ఒక్కరూ సహాయం చెయ్యవలసిన సమయమని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు గన్నవరం మండలం బుద్దవరం పంచాయతీ దాసరి పాకలు లో వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, హనుమాన్ జంక్షన్ సూర్య మెడికల్ స్టోర్ అధినేత కమ్మిలి వీర వెంకట సూర్యనారాయణ, స్పందన ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

వరద బాధితులకు అన్నదానం : బాపులపాడు మండలం రంగయ్య అప్పా రావుపేట గ్రామంలో వరదల వల్ల నివాస గహాలు,పంట పొలాలు నీట మునిగాయి. అధికారులు గ్రామ పంచాయతీ ఆఫీసులో 200 మంది వరద బాధితులకు శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలోని వారందరికీ కమ్మ వారి ఐక్య సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో అన్న దానం నిర్వహించారు. గ్రామ సర్పంచ్, కాకొల్లు అన్నా మణి, సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామ కృష్ణ, గౌరవ సలహాదారులు రాజశేఖర్ పాల్గొన్నారు.

ముస్తాబాద్ రైల్వే కాలనీ వరద ముంపు ప్రాంతాలలో 250 మందికి భోజనం ప్యాకెట్లు అంద జేశారు. నవభారత్ హై స్కూల్ కరెస్పాండెంట్ షేక్ ఇమామ్, వారి సోదరులు మొహమ్మద్ ఉమర్ మొహ మ్మద్ అలీ, షేక్ ఈసా రూహుల్ల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం అందజేశారు.

ముస్తాబాద్ గండికి మరమ్మతులు : గన్నవరం మండలం ముస్తాబాద్ నుండి పాయకాపురం వెళ్లే రోడ్డులో ఫ్లిప్కార్ట్ గోడౌన్ దాటిన తర్వాత వరద ధాటికి రోడ్డుకు గండి పడింది. పొలాలు ముంపునకు గురయ్యాయి. కోసుకుపోయిన రోడ్డును గ్రావెల్ వేసి రోడ్డు మీద పడిన గండిని క్లియర్ చేశారు. వరద తగ్గింది. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** బుడమేరు వరద ముంపు గ్రామమైన ఎలుకపాడు పునరావాస కేంద్రంలో సోమవారం కాన్ఫరెన్సింగ్ జీసస్ మినిస్ట్రీస్ చైర్మన్ పాస్టర్ వాసు ఆవాల టీం బాధితులకు ఫ్రూట్స్, స్నాక్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పోలిమెట్ల శ్రీరాం, మాజీ సర్పంచ్‌లు మున్నంగి నిరీక్షణ రావు, అజ్మీరా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** వరదతో పాటు భారీగా వర్షాలు కురవడంతో మండలంలో పలు గ్రామాల్లో వందలాది ఎకరాలు వరి పంట నీట మునగటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండల పరిధిలోని కొత్త మాజేరు లో 300 ఎకరాల వరి పంట నేటికీ నడుమ లోతు నీటిలో మునిగి ఉన్నాయి. వరదకుతోడు వర్షాల కురవటంతో వరద ఉధతికి వరి పంట నీట మునగటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరద ఉధతి వల్ల ఇళ్లల్లోకి నీరు చొరబడటం తో బాధితులను పునరావాస కేంద్రానికి తరలించారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారు అవ్వటం వల్ల వరద ముంపుకు వందలాది ఎకరాల్లో పంటలు నష్టపోవాల్సి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాధితులకు చీరలు పంపిణీ : రావెళ్ల ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ప్రశంసించారు. మండల పరిధిలోని ఆముదార్లంకలో 500 మంది వరద బాధితులకు రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో రూ.90వేలు విలువైన చీరలు పంపిణీ సోమవారం పంపిణీ చేశారు.

వరద బాధితులకు అండగా ఉంటామని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి మండలం ఆముదార్లంకలో వరద బాధితులను శాసనసభ్యులు బుద్ధప్రసాద్, నియోజకవర్గ నాయకులు మండలి వెంకట్రామ్ సోమవారం పరామర్శించారు. వరద బాధితులతో మాట్లాడి వారి అవసరాలు తెలుసుకున్నారు.వరదల ప్రభావానికి దెబ్బతిన్న గహాల నిర్మాణానికి నూతన గహాలు మంజూరు చేయాలని గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకు వివరించగా ఆయన వెంటనే స్పందించి తప్పనిసరిగా ప్రభుత్వ ద్వారా పక్క గహాలు మంజూరు చేస్తామని ప్రకటించారు.

సరుకులు పంపిణీ : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునరావాసం పొందిన స్థానిక పదకొండు ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వం అందించిన సరుకులు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, లీటరు నూనె, కిలో పంచదార, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళాదుంప ల చొప్పున సోమవారం పైడిపాముల కష్ణకుమారి, ఎంపీపీ తోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు బాధితులకు పంపిణీ చేశారు.

వరద ప్రాంతాల్లో వెనిగండ్ల పర్యటన

ప్రజాశక్తి - గుడివాడ : నందివాడ మండలంలో వరద ముంపునకు గురైన తమిరిశ, అనమనపూడి, శంకరంపాడు, పోలుకొండ గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే రాము పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజల సంరక్షణకు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. వర్షాల ప్రభావం, ఎగువ నుండి వస్తున్న వరద నీటి వల్ల మరో రెండు రోజులు ముంపు సమస్య కొనసాగుతుందన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, శంకరంపాడు సర్పంచ్ కైలే సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి బుడమేరు వరదలో కొట్టుకుపోయిన పెడనకు చెందిన కలిదిండి ఫణీకృష్ణ మృతదేహం సోమవారం లభ్యమైంది. మూడు రోజుల క్రితం బుడమేరు వంతెన దాటుతుండగా కారుతో సహా పణి గల్లంతైన విషయం తెలిసిందే. ఎన్ డి ఆర్ ఎఫ్ బందాలు బుడ మేరులో దిగి గాలింపు చర్యలు చేపట్టగా తుమ్మ కంచెలో ఇరుక్కుపోయిన అతని శవాన్ని కనుగొన్నారు. ఫణి శవాన్ని ఒడ్డుకు తీసుకువచ్చారు. మతుని బంధువులకు పోలీసులు సమాచారం ఇచ్చారు.

సుధీర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత లింగమూర్తి మృతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : సుధీర్ టింబర్ డిపో వ్యవస్థాప అధినేత, ఉత్తమ పారిశ్రామిక అవార్డు గ్రహీత నూకల లింగమూర్తి (82) సోమ వారం మండలంలోని యకమూరులో తెల్లవారుజామున కన్నుమూశారు. కొద్ది రోజులుగా లింగమూర్తి అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. లింగమూర్తికి నూకల వెంకట శేషగిరిరావు, వెంకట సాంబశివరావు ఇద్దరు కుమారులు, కుమార్తె శేషారత్నం ఉన్నారు. 1942 సంవత్సరంలో పామర్రు మండలం కురు మద్దాల గ్రామంలో జన్మించిన నూకల లింగమూర్తి జీవితంలో అనేక ఒడిదుడుకులు చవిచూసి సుధీర్ టింబర్ డిపో ప్రారంభించి అహర్నిశలు కష్టించి శ్రమ ఫలితంగా నమ్మి ఎంతో ఉన్నత స్థానాలకి ఎదిగిన వ్యక్తి లింగమూర్తి అని పలువురు కొనియాడారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వ్యాపార పరంగా పేరు తెచ్చుకుని ఉత్తమ పారిశ్రామికవేత్త అవార్డు గ్రహీతగా ఎదిగారన్నారు. లింగమూర్తికి పలువురు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను,కుమారులు నూకల వెంకట సాంబశివరావు, శేషగిరిరావులకు పలువురు వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, అధికారులు ధైర్యం చెప్పి లింగమూర్తి భౌతికాయానికి నివాళులర్పించారు.

వెండి నాగపడగ బహూకరణ

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి విజయవాడకు చెందిన దివి జనార్ధనరావు 453 గ్రాములు బరువు కలిగిన వెండి నాగపడగ (44 వేల రూపాయలు) కానుకగా ఆలయ డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వణాధికారి నల్లం సూర్యచక్రధరరావుకి అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రసాదాలను అందించారు.

మహిళకు విద్యుత్ షాక్

ప్రజాశక్తి - విజయవాడ : న్యూఆర్ఆర్ పేటకు చెందిన తిరుపతమ్మ విద్యుత్ షాక్‌కు గురైంది. మోటూరు స్విచ్ వేసేందుకు ప్రయత్నింగా, విద్యుత్‌షాక్ తగలడంతో అక్కడికక్కడే సొమ్మసిల్లి పడిపోయింది. కొద్దిసేపు అనంతరం తేరుకుంది. వైద్య సిబ్బంది ఆమెకు ప్రాథమిక వైద్యం అందించారు.

అజయ్‌కుమార్ పోరాట స్ఫూర్తి మరువలేనిది : సిపిఎం

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం చినముత్తేవి గ్రామంలో కార్మిక నాయకులు రావూరి అజయ్ కుమార్ ద్వితీయ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై. నరసింహారావు మాట్లాడుతూ అజయ్ కుమార్ బ్యాంకు ఉద్యోగిగా చేస్తూ యూనియన్ ఏర్పాటు చేసి అక్కడ సమస్యలు పరిష్కా రించారన్నారు. అలాగే రైతుల సమస్యల కోసం, ప్రజాసమస్యల కోసం చేసిన పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం కార్యదర్శి మాగంటి హరిబాబు, జిల్లా కార్యదర్శి పి రంగారావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, అజయ్ కుమార్ అన్నయ్య కుమారుడు రావూరి రమేష్, జిల్లా పార్టీ నాయకులు వాకా రామచంద్రరావు, వై మధు, మాదాల. వెంకటేశ్వరరావు గ్రామ సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వై. నరసింహారావు

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో సోమవారం వరద బాధితుల సహాయార్థం కొండపల్లి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి రూ.50వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ బాధితుల సహాయార్థం ప్రభుత్వాలు చేస్తున్న కషికి దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి తమ శక్తి మేరకు సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎన్‌జీవోస్ అసోసియేషన్ గుడివాడ శాఖ ప్రధాన కార్యదర్శి గోగులమూడి రాజేంద్రప్రసాద్, టిడిపి నాయకులు కామేపల్లి తులసిబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు చెక్కు అందజేస్తున్న దృశ్యం

రేపు కేంద్ర బృందం పర్యటన : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 11వ తేదీన కేంద్ర బృందం జిల్లాకు వస్తున్న దృష్ట్యా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ కేంద్ర బందం పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఈనెల 11వ తేదీన కేంద్ర అంతర మంత్రిత్వ కమిటీ బృందం జిల్లాలో పర్యటించి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి దెబ్బతిన్న వివిధ రకాల పంటలు, ఆక్వా కల్చర్, రహదారులు, వంతెనలు పరిశీలిస్తుం దన్నారు. ఇందుకోసం బందం పర్యటించేందుకు రూట్ మ్యాప్ తయారు చేయాలన్నారు. దెబ్బతిన్న పంటలు, రహదారులు, వంతెనలకు సంబంధించి వివరించేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. డి ఆర్ఓ కె చంద్రశేఖరరావు కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి, జి శ్రీదేవి,జిల్లా పశుసంవర్ధక మత్స్యశాఖ అధికారులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-పెదపారుపూడి : పెదపారుపూడి మండలం లోని వెంట్రప్రగడ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య మహాసభ వైస్ ప్రెసిడెంట్ వేల్పూరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య అధ్యక్షుడిగా బొగ్గవరపు బాపూజీ, గౌరవ సలహాదారుడుగా దొరడ్ల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కొత్త శ్రీనివాసరావు, కోశాధికారిగా కనమర్లపూడి శ్రీనివాసరావు, ఉపాధ్య క్షులుగా చలువాది వెంకట రమణారావు, సహాయ కార్య దర్శులు కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు.

బాధితులకు భోజనం ఏర్పాటు

పెనమలూరు : మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆర్థిక సహకారంతో సిఐటియు, డివైఎఫ్ఐ తదితర ప్రజా సంఘాల సహకారంతో యనమలకుదురు- పులిపాక మధ్యలో ఉన్న ఎన్టీఆర్ కాలనీలో 450 మందికి వరద బాధితులకు సోమవారం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ కేంద్రం బాధ్యురాలు పిన్నమనేని విజయ, సిపిఎం తాడిగడప మున్సిపల్ కమిటీ కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, సిఐటియు నాయకులు షేక్ మస్తాన్వలి, ప్రజానాట్యమండలి కష్ణా జిల్లా కార్యదర్శి షేక్ కాసిం, ప్రజానాట్యమండలి కళాకారులు మాధవ, పాపారావు, డివైఎఫ్ఐ కార్యకర్తలు, మహిళా సంఘం పాతాళ లక్ష్మి, భవాని, వల్లిమ్మ తదితరులు పాల్గొని సేవలందించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
మంగళవారం
10 సెప్టెంబర్ 2024

ఇళ్లు, పంట పొలాలకు

అపార నష్టం

విజయవాడలో వరదనీటిలోనే ఉన్న కాలనీలు

విజయవాడలో సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రం వద్ద భోజనానికి బారులుతీరిన బాధితులు

అవనిగడ్డలోని పులిగడ్డ అక్విడెట్ పరిశీలిస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

చల్లపల్లి మండలం కొత్తమాజేరులో నీటిలోనే పంటపొలాలు

కంచికచర్ల మండలంలో పంటపొలాలు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య

మైలవరంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సాయం చేస్తున్న దృశ్యం

మైలవరం మండలంలో కోతకుగురైన చెరువుగట్లను పరిశీలిస్తున్న నాయకులు

బుడమేరు కట్టను పూడ్చివేసిన దృశ్యం

విజయవాడలో పెయింట్ షాపులో పాడైన రంగులు

విజయవాడలో సామానుతో సురక్షిత ప్రాంతాలకు వెళ్తున్న దృశ్యం

విజయవాడలోని ఓ షాపులో పాడైన నిత్యావసర వస్తువులు

విజయవాడలో రోడ్లపై చెత్త ఏరివేస్తున్న కార్మికులు

విజయవాడలో రోడ్లపై ఇంకా తగ్గని వరద నీరు

విజయవాడలో వరద బాధితులను పరామర్శిస్తున్న చంద్రబాబు

విజయవాడలో తగ్గని వరద నీరు

గన్నవరం మండలంలో ముస్తాబాద వద్ద పడిన గండిని పూడ్చుతున్న దృశ్యం

సిపిఎం ఆధ్వర్యంలో యనమలకుదురులో భోజనం ఏర్పాటు

విజయవాడలో భోజనం వద్ద బారులుతీరిన వరదబాధితులు

బాపులపాడు మండలంలో పాడైన పంటలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

విజయవాడలో భోజన ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిహెచ్ బాబురావు

బుడమేరు వరద పరిస్థితి గమనిస్తున్న విజయవాడ కమిషనర్

విజయవాడలో రోడ్లపై తగ్గని వరద నీరు

తోట్లవల్లూరు మండలంలో వర్షాలకు పాడైన పసుపుపంట

నందిగామ మండలంలో నీట మునిగిన పంటపొలాలు

తోట్లవల్లూరు మండలంలో వర్షాలకు పాడైన అరటితోట

ఉంగుటూరు మండలంలో వరద పరిస్థితి పరిశీలిస్తున్న ఎంపిడిఒ

వరదలకు వీరులపాడులో పాడైన పంటలు

అవనిగడ్డలో వరద బాధితులకు నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

విజయవాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సాయం అందిస్తున్న దృశ్యం

భవానీపురంలో సాయం చేస్తున్న ఎంఎల్ఎ వసంత

ఇబ్రహీంపట్నంలో బాధితులకు సాయం చేస్తున్న దృశ్యం

జగ్గయ్యపేటలో సాయం చేస్తున్న దృశ్యం

పెదపారుపూడి మండలం దోసపాడులో నీటమునిగిన పంటపొలాలు

రెడ్డిగూడెం మండలంలో రోడ్లపై బురద తొలగిస్తున్న దృశ్యం

నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - వీరులపాడు : ఆంధ్రప్రదేశ్ రేషన్ డీలర్ల తరఫున వరద బాధితులకు సాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.10 కోట్లు ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఈ చెక్కును అందజేసినట్టు జిల్లా రేషన్ డీలర్స్ సంఘ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు తెలిపారు. దేవరకొండ శ్రీనివాసరావు మాట్లాడారు. రాష్ట్ర డీలర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భవానీపురం : విజయవాడ రూరల్ గొల్లపూడి గ్రామంలో వరద బాధితులకు దుస్తుల పంపిణీ చేశారు. ఇండస్ టవర్స్ లిమిటెడ్, తేజ టెక్నికల్ సర్వీసెస్ సంయుక్త ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు నేతృత్వంలో గొల్లపూడిలో వరద బాధితుల సహాయార్థం సోమవారం చేపట్టిన ఈ కార్యక్రమానికి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్, ఇండస్ టవర్స్ లిమిటెడ్ ఏపి సర్కిల్ సిఇఒ దిలీప్, ఎస్‌సిఎం హెడ్ ఉమాశంకర్, తేజ టెక్నికల్ సర్వీసెస్ ఎం.డి.రామ్మోహన్ పాల్గొని వరద బాధితులకు రెండేసి చీరలు, దుప్పట్లు, టవల్స్‌తో కిట్‌ను పంపిణీ చేశారు.

ఇబ్రహీంపట్నం : మైలవరం ముస్లిం మైనార్టీలు వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో నిత్యావసరాలు, కూరగాయలు, దుప్పట్లు, మంచినీరు బాటిల్స్ పంపిణీ చేశారు. ముస్లిం మైనార్టీ సోదరులందరూ కలిసి సుమారు రూ.5 లక్షల వ్యయంతో సుమారు 12 వందల కుటుంబాలకు పైగా నిత్యావసరాల పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం గాజుల పేటలో 400 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు, మైలవరం వైస్ ఎంపిపి అబ్దుల్ రహీం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మైలవరం ముస్లిం సొసైటీ అధ్యక్షులు మెహమ్మద్ కాజా మొహిద్దిన్, ఇబ్రహీం, పాల్గొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం మండలం పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు, ఆశా వర్కర్స్ నివాసాలు వరద ముంపునకు గురైన వారికి అండగా మైలవరం అంగన్వాడీ ప్రాజెక్ట్ వర్కర్స్, హెల్పర్స్ బియ్యం, కూరగాయలు, ఆయిల్, పంపిణీ చేశారు. సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్, మైలవరం మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, అధ్యక్ష కార్యదర్శులు ఆర్.ఆర్.వి.పుష్ప కుమారి, సిహెచ్.శారద, బుల్లమ్మ, ఎం.ఉష, ఎస్.సుధా, ఎ.బాయమ్మ, జై.రజిని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు దండగా సిఐటియు నిరంతరం ఉంటుందన్నారు. 100 మంది పైగా వర్కర్స్‌కి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని ఇసుక రేవు వద్ద వరద బాధితులకు సోమవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం మహేష్, సీనియర్ నాయకులు ఆలేటి విఠల్ రావు, కామేశ్వరరావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు. మిక్కిలి ప్రకాశ రావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సోమవారం కొండపల్లి శాంతి నగర్ ఇందిరమ్మ కాలనీలో 500 మంది వరద బాధితులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వరద బాధితులను ఎవరికి వారు తోచిన విధంగా ఆదుకోవాలన్నారు. తమవంతు సాయంగా ఇంటింటికీ చీరలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రకాశరావు సతీమణి మిక్కిలి స్రవంతి, ఇతర కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు ధారు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు : మండల పరిధిలోని అనిగండలపాడు గ్రామంలో వరద ముంపు బాధితులకు సోమవారం అమ్మ నాన్న సోషల్ సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు దోర్నాల నాగయ్య, దోసపాటి నాగేశ్వరరావు, దానయ్య, సుశీల తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ అర్బన్ : వివిధ ప్రాంతాల్లో సుదీర్ఘ వరదల దృష్ట్యా వరదల వల్ల పాడయి, ప్రభావితమైన వాహనాలకు నిస్సాన్ మోటార్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ సమగ్ర సహాయక చర్యలను అందించనున్నట్టు నిస్సాన్ మోటార్స్ డైరెక్టర్ సౌరభ్ వత్స ఒక ప్రకటనలో తెలిపారు. బాధిత వాహనాలను సమీపంలోని అధీకృత నిస్సాన్ సర్వీస్ వర్క్‌షాప్‌కు లాగడంతో సహా ఉచిత రోడ్‌సైడ్ అసిస్టెన్స్ (ఆర్‌ఎస్‌ఏ) సేవలను కంపెనీ అందిస్తుందన్నారు. అదనంగా, వరద-ప్రభావిత వాహనాలకు రూ.1000 వరకు బీమా క్లెయిమ్ ప్రాసెస్ ఫీజు మినహాయింపును అందించడానికి నిస్సాన్ దాని డీలర్‌లతో సహకరిస్తోందన్నారు.

ఆల్ ఇండియా బజంఆరా సేవా సంఘం ఆధ్వర్యంలో బూదవాడలో నిత్యావసర వస్తువులు అందజేస్తున్న దృశ్యం

విజయవాడ : పది రోజులుగా కురుస్తున్న తుఫాను ప్రభావం కారణంగా ముంపునకు గురైన జగ్గయ్యపేట మండలం బూదవాడ తండా, రెడ్యా నాయక్ గ్రామ తండావాసులకు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆంధ్రప్రదేశ్ విభాగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ చక్రి నాయక్ తెలిపారు. వరద ముంపునకు గురైన గ్రామ వాసులకు తమ వంతు ఆర్థిక సహాయంగా రూ.50 వేలను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు జటావత్ రాంబాబు నాయక్ విరాళం ఇచ్చిన డబ్బుతో బంజారా వాసుల శ్రేయోభిలాషులు, బంజారా ఉద్యోగులు విరాళంగా ఇచ్చిన సుమారు రెండు లక్షల రూపాయలతో నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసి వరద ముంపు బాధితులకు అందజేశారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం ప్రధాన కార్యదర్శి బానోత్ చక్రి నాయక్, రాష్ట్ర యువజన అధ్యక్షులు శ్రీ జటావత్ రాంబాబు నాయక్, బంజారా సేవా సంఘం జాతీయ కమిటీ నాయకులు డాక్టర్ లక్ష్మా నాయక్, సబ్ రిజిస్ట్రార్ జటావతు బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల కిట్లు అందజేత

విజయవాడ : నాయి బ్రాహ్మణ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో రెండు లక్షల రూపాయలు విలువైన నిత్యావసర సరుకులను సింగ్‌నగర్ వరద బాధితులకు సీనియర్ ఐఎఎస్ అధికారి, వ్యవసాయ సాధికారిక సంస్థ సిఇఒ బి.రామారావు, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఎం.రవీంద్రనాథ్ బాబు అందించారు. అయోధ్య నగర్‌లోని నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్కాపురం కనకారావు, అన్నవరపు బ్రహ్మయ్యలు మాట్లాడుతూ ఐదు కిలోల బియ్యం, వంట నూనె ప్యాకెట్, ఉల్లిపాయలు, చింతపండు, కందిపప్పు వంటి సరుకులతో కూడిన కిట్లను బాధితులకు అందించామన్నారు. నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పివి రమణయ్య, ఏసీబీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.నాగరాజు, నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు కొమ్మవరపు భాను ప్రసాద్, జానకిరామ్ పాల్గొన్నారు.

పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమంలోని 45వ డివిజన్‌లోని కబేళా రోడ్డు కొండ ప్రాంతానికి మంచి నీటిని సరఫరా చేసే పైప్‌లైన్ మరమ్మతు పనులు సోమవారం పూర్తి కావంటతో మంచినీటి సరఫరాను సంబంధిత అధికారులు పునరుద్ధరించడంతో కొండ ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళ్తే సితార, రామరాజ్యనగర్ కొండ ప్రాంతానికి సరఫరా చేసే ప్రధాన మంచినీటి పైపులైను ఆరడుగుల మేర పగిలిపోవడంతో వారం రోజులుగా కొండ ప్రాంత ప్రజలకు మంచినీరు రాక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కబేళా రోడ్డు బుడమేరు నీటితో నిండిపోవటంతో పైపులైన్ మరమ్మతు పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. దీంతో సితార, రాము క్వారీ, కబేళా సెంటర్ తదితర కొండ ప్రాంతాల ప్రజలకు మంచినీటి సరఫరా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో ఈనెల 8వ తేదీ ఆదివారం మధ్యాహ్నం నుంచి కొంతమేర వరద నీరు తగ్గుముఖం పట్టడంతో వెంటనే మున్సిపల్ కార్పొరేషన్ మంచినీటి విభాగం సర్కిల్-1 ఏఈ అహ్మద్, మున్సిపల్ కాంట్రాక్టర్ గోవర్ధనరావు, వాటర్ సెక్షన్ వర్కర్ శివ తదితరులు ఎట్టకేలకు కషిచేసి పైప్‌లైన్‌కు మరమత్తు పనులు పూర్తిచేశారు. దీంతో సోమవారం సాయంత్రం నుంచి నీళ్లు వదలడంతో వేలాదిమంది ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రతి రైతుకూ పంట నష్ట పరిహారమివ్వాలి

ప్రజాశక్తి - కంచికచర్ల : భారీ వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని ఎంపిపి షేక్ మలక్ బషీర్, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జనరావు, డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పలువురు వైసిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలాది ఎకరాల్లో ప్రత్తి, మొక్కజొన్న, వరి పంటలతో పాటు, పెసర, మినుము పంటలు, కూరగాయవపంటలు పూర్తగా దెబ్బతిన్నాయన్నారు. పశుగ్రాసం లేక పశువులు అలమటిస్తున్నాయన్నారు, ఇల్లు, రోడ్లు దెబ్బతిన్నాయన్నారు.

యుద్ధ ప్రతిపాదికన బుడమేరు గట్టు పనులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు యుద్ధ ప్రతిపాదికన బుడమేరు గట్టు బలోపేతం పనులు జరుగుతున్నాయి. ఎప్పటికప్పుడు మంత్రి నిమ్మల రామానాయుడు పనులను పరిశీలించారు. ఎక్కడెక్కడ గట్టు బలహీనంగా ఉందో పరిశీలిస్తున్నారు. ఈలప్రోలు దగ్గర గద్దే కాలువ లాకుల దగ్గర దెబ్బతిన్న ప్రాంతాన్ని మంత్రి నిమ్మల ,స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. గండ్లు పడిన ప్రాంతాల్లో సైతం వేగంగా జరుగుతున్న గట్టు బలోపేత పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : భారీ వర్షాలు, అపారిశుధ్యం వల్ల ప్రజలు అంటువ్యాధులకు గురికాకుండా తగు జాగ్రత్తలను పాటిస్తూ, అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీప్రాంతాల్లో పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫర్హీన సూచించారు. వర్షాల కారణంగా నీరు కలుషితమవుతుందని, దీని వల్ల డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని అన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, బయట ఆహారానికి దూరంగా ఉండలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని నిల్వ నీటి వల్ల వచ్చే దోమల బారి నుండి తప్పించుకోవాలన్నారు. వారం రోజులలో డెలివరీ అయ్యే గర్భవతులు, హైరిస్క్ గర్భవతులు ముందు జాగ్రత్తగా హాస్పిటల్లో చేరాలన్నారు. పిల్లలు వర్షం నీటిలో ఆడకుండా చూడాలని తెలిపారు. అంటు వ్యాధుల లక్షణాలు కనబడితే సమీపంలోని హెల్త్ సెంటర్లో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఫర్హీన కోరారు.

ముంపు బాధితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో వైరా కట్టలేరు నదీ ప్రవాహ ముంపునకు గురైన రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. వైరా కట్టలేరు వల్ల జయంతి, దొడ్డదేవరపాడు, వి.అన్నవరం పల్లంపల్లి కొణతాలపల్లి ఎల్లంకి తాటి గుమ్మి నందలూరు చౌటపల్లి గ్రామాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. నష్టాన్ని అంచనా వేసి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏనుగడ్డ వాగు వల్ల ముంపునకు గురైన పెద్దాపురం గూడెం మాధవరం, అల్లూరు, జుజ్జూరు, చెన్నారావుపాలెం, రంగాపురం, నరసింహారావు, పాలెం గ్రామాల్లో సాగుచేసిన పంటలకు పూర్తిస్థాయి నష్టపరియాలు అందించాలని మొక్కజొన్న పత్తి కూరగాయలు పెసర మినుము మూలగా బొప్పాయి నష్టం వాటిల్లింది. పంట పొలాల్లో వరదల వల్ల పెద్ద ఎత్తున గండ్లు పడ్డాయి. పంట పొలాలపై జరిగిన నష్టాన్ని ఎకరానికి రూ.50 వేల చొప్పున రైతులకు అందజేయాలని, విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు ఉచితంగా అందజేసి ఆదుకోవాలన్నారు.

వైరా రోడ్డు విస్తరణకు కృషి : టిడి జనార్థన్

ప్రజాశక్తి - వత్సవాయి : వర్షాల కారణంగా దెబ్బతిన్న జగ్గయ్యపేట - వైరా రోడ్డును జాతీయ రహదారిగా మార్పులకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్ధన్ తెలిపారు. మునేటికి వచ్చిన వరదల కారణంగా ఈ రహదారిలోని లింగాలలో ఉన్న దెబ్బతిన్న మునేటి బ్రిడ్జిని సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పూర్తిగా ధ్వంసమైన ఈ బ్రిడ్జి మీద కాలినడకనే ప్రయాణిస్తూ ఈ బ్రిడ్జి దెబ్బతిన్న తీరును పరిశీలించారు. ఎన్‌హెచ్-192, 49కి.మీ. త్వరగా మరమ్మతులు చేయాలని, ఎన్‌హెచ్ 65 చిల్లకల్లు నుండి వైరా వద్ద నాగపూర్ - విజయవాడ ఎక్స్‌ప్రెస్ హైవే వరకు రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా మార్చి లింగాల వద్ద పూర్తిగా దెబ్బతిన్న వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మించాలని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డితో మాట్లాడినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో మునేటి ముంపుకు గురైన ఇండ్లను పరిశీలించారు. టిడిపి నాయకులు తొండపు జగన్‌మోహన్‌రావు, తహాశీల్దార్ నరసింహారావు, ఎండిఒ రాజు, ఆర్‌అండ్‌బి డిఇ పరుశురాం, ఇరిగేషన్ ఎఇ నరసింహారావు, విద్యుత్ ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పశుగ్రాసం కావాలని మహిళల మొర

ప్రజాశక్తి - కంచికచర్ల : భారీ వర్షాలతో పాటు, కష్ణానది వరదలకు పంటలతో నీట మునగటంతో పశుగ్రాసం కు తీవ్ర కొరత ఏర్పడిందని కొత్తపేట మహిలా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కంచికచర్ల మండలం కొత్తపేటలో నందిగామ ఎంఎల్ఎ సౌమ్య పర్యటించారు. పరద వల్ల నష్ట పోయిన బాధితులతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ పశుగ్రాసం అందు బాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామాల్లో అధికారులు నష్టం వివరాలు నమోదు కార్యక్లమం చేపట్టారు. ఈ కార్యక్ర మంలో మండల టిడిపి అద్యక్షుడు కోగంటి బాబు, నాయకులు ఉన్నారు.

బ్రిడ్జిపై తగ్గిన వరద నీరు

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని లింగాల బ్రిడ్జిపై వరద నీరు తగ్గుముఖం పట్టింది. రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వారు రెండు ప్రక్రియలు పెట్టి రహదారులను బాగు చేస్తున్నారు. ఫ్యాక్టరీ దగ్గర నుంచి రాళ్ళను తెచ్చి గుంటల్లో పోసి రహదారులుగా చేస్తున్నారు. గత పది రోజుల నుంచి వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. బ్రిడ్జిపైన రెండు చోట్ల స్లాబ్ పెచ్చులు పోయాయి. జగ్గయ్యపేట నుండి వైరా బోనకల్ ఖమ్మం వెళ్లాలంటే పెనుగంచిప్రోలు, పాత వేమవరం, కొత్త వేమవరం మీదుగా వత్సవాయి చేరుతున్నారు. ఖమ్మం నుంచి వచ్చే ప్రయాణికులు కూడా పాత వేమవరం మీదగా పెనుగంచిప్రోలు చేరుతున్నారు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఎస్‌ఐ చొరవతో బురద నీరు తొలగింపు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల కేంద్రమైన రెడ్డిగూడెంలోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో వర్షపునీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో వివిధ పనులు కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. నిత్యం కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో స్పందించిన స్థానిక పోలీసు స్టేషన్ ఎస్‌ఐ బి.మోహన్‌రావు జెసిపి సాయంతో నిలువ ఉన్న నీటిని బయటకు తరలించారు. ఎస్‌ఐ స్పందించిన తీరు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దివిసీమలో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-అవనిగడ్డ : జిల్లా కలెక్టర్ డికే బాలాజీ వరద ముంపు గురైన అవనిగడ్డ నాగాయలంక మండలాల్లోని పలు ప్రాంతాలను సందర్శించారు. సోమవారం కలెక్టర్ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్తో కలిసి పులిగడ్డ ఆక్విడేట్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆక్విడేట్ వద్ద వరద పరిస్థితిని పరిశీలించారు. ఈ వరదలకు గత వరదలకు ఇక్కడ వరద ఏ స్థాయిలో వచ్చిందని పరిశీలించారు. దివిసీమకు సాగునీటిని అందిస్తున్న కాలువలను పరిశీలించి అధికారులు నాయకులతో మాట్లాడారు. అనంతరం నాగాయలంక మండలం ఎదురుమండి దీవులను పరిశీలించారు.

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వ సాయంతో పాటు పలు సేవా సంస్థలు సహాయం అందజేశారు. సోమవారం నాగాయలంక మండలం ఏటి మోగ ఎంపీపీ స్కూల్లో ఆ గ్రామానికి చెందిన 461 మంది వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం జిల్లా కలెక్టర్ డికే బాలాజీ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పంపిణీ చేశారు. వీరిలో 450 కుటుంబాలు మత్స్యకారులు ఉండటంతో వారికి 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. పాఠశాలలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తొలగించాలని అధికారులను ఆదేశించారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-చల్లపల్లి : ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తమ అవార్డులు అందుకోవడం అభినందనీయమని సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు అన్నారు .ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ అవార్డు అందుకున్న రామానగరం దళితవాడకు చెందిన సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న రాచూరి ప్రవీణ్, ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మట్ట రాజేష్నులను సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు గ్రామ పెద్దలు ప్రముఖులు ఘనంగా సోమవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొల్లూరి మోహనరావు,కొల్లూరి కష్ణ, కొల్లూరి ప్రేమ్ చంద్ పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు సాయం అందజేత

ప్రజాశక్తి-కంకిపాడు : ముంపుకు గురైన గ్రామాలకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించిన పంచాయతీకి లక్ష ఆర్థిక సాయం కార్యక్రమం కంకిపాడులోని రాయల్ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెనమలూరు ఎంఎల్ఏ బోడే ప్రసాద్, పామర్రు ఎంఎల్ఏ వర్ల కుమార్ రాజా పాల్గొనిపంచాయతీల సర్పంచులకు కార్యదర్శిలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలి రాజేష్, తాడిసెట్టి నరేష్, ముప్పా రాజా పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన సచివాలయ భవనం బేస్మెంట్

ప్రజాశక్తి వత్సవాయి : చిట్యాల గ్రామంలో నిర్మించిన సచివాలయం ఇటీవల కురిసిన వర్షాలకు బేస్ మట్టం కొట్టుకుపోయింది పిల్లర్ల సహాయంతో నిర్మించడంతో పడిపోయింది. ఉన్న విద్యుత్ స్తంభం సైతం ఒరిగిపోయి సచివాలయంపై పడిపోయింది. సచివాలయ మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వేగంగా పారిశుధ్య నిర్వహణ : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : వరద ప్రభావితమైన 149 సచివాలయాల్లో సోమవారం 66 సచివాలయాల్లో పూర్తిగా 100 శాతం పారిశుధ్య నిర్వహణ జరిగిందని, పురపాలక ,పట్టాభివృద్ధి శాఖ నుండి 32 ఐఎఎస్ ఆఫీసర్లు వార్డ్ స్పెషల్ ఆఫీసర్లుగా 149 ఆఫీసర్లు వార్డ్ సచివాలయ స్పెషల్ ఆఫీసర్లుగా, 62 పారిశుధ్య నోడల్ ఆఫీసర్లు, 950 శానిటేషన్ సూపర్వైజర్లు, 6830 పారిశుధ్య కార్మికులతో ప్రతిరోజు వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ శరవేగంగా జరుగుతుందని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం వరద ప్రభావిత ప్రాంతాలైన ఒకటవ డివిజన్లోని గుణదల ఇన్నర్ రింగ్ రోడ్, 64వ డివిజన్లోని కండ్రిక జంక్షన్ నందు పర్యటించి వరద ప్రభావిత ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ క్షేత్రస్థాయిలో కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలలో 234 త్రాగునీటి ట్యాంకర్లతో ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని సరఫరా చేస్తున్నారని, పారిశుధ్య నిర్వహణకై 154 ట్రాక్టర్లు, 100 టిప్పర్లు, 59 జెసిబీలు, 14 బాబ్ కాట్లు, 10 డోజర్లు, ఆరు ప్రోక్ లైనర్లు, రెండు క్రేన్లు, 25 కంపెక్టర్లతో మొత్తం 370 వాహనాలతో పారిశుధ్య నిర్వహణ జరుగుతుందని అన్నారు.

పాముకాటుకు స్వీపర్ మృతి

ప్రజాశక్తి - గుడివాడ : పాము కాటుతో మున్సిపల్ స్వీపర్ మృతి చెందిన సంఘటన గుడివాడ పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే గుడివాడ పట్టణం కార్మికనగరం 26వ వార్డ్ లో ఉన్న మున్సిపల్ ప్రైమరి స్కూల్లో స్వీపర్ గా పని చేస్తున్న చనపతి బేబీ ఎప్పటిలాగే స్కూల్ పరిసర ప్రాంతాలు శుభ్రం చేసుకొని ఇంటి వెళ్లిన బేబీ ఇంటి వద్ద ఉన్న చెత్తలో నుండి వచ్చిన పాము కాటు వేసింది. గమనించిన బంధువులు పాము కాటుకు గురైన బేబీని గుర్తించి గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు మార్గం మధ్యలోనే చనపతి బేబీ మతి చెందినట్లు వైద్యులు బంధువులు చెప్పారు.

బేబీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి :సిఐటియు

చంద్రయ్య కాలవ గట్టుమీద అద్దెకు ఉంటున్న చనపతి బేబి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్సిపి రెడ్డి డిమాండ్ చేశారు. సుమారు 20 ఏళ్ల నుండి స్కూల్ లో అదే ఉద్యోగం చేస్తు జీవనం సాగిస్తున్న చనపతి బేబీ కుటుంబానికి న్యాయం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ కొండ, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజని ప్రభుత్వం వెంటనే స్పందించాలి

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ :

వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ఆపన్న హస్తం అందించేందుకు లీడ్ బ్యాంక్ యూబీఐ ముందుకు కదిలింది. సోమవారం సింగ్ నగర్, శాంతినగర్ కాలనీలో వరద ప్రభావిత ప్రజలకు బట్టలు, నిత్యవసర సరుకులతో కూడిన కిట్లను అందించింది.యూబీఐ విజయవాడ జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, జోనల్ హెడ్ సీవీఎన్ భాస్కర్ రావు చేతుల మీదుగా 500 కుటుంబాలకు ప్రత్యేక కిట్లను అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ జోనల్ హెడ్ ఎ.శారదామూర్తి, రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, డిప్యూటీ రీజనల్ హెడ్స్ హరీష్, ఐ ఎస్ ఎస్ మూర్తి, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితుడి చెంపపై కొట్టిన విఆర్ఓ

ప్రజాశక్తి - విజయవాడ

వరద బాధితుడి కష్టం తీర్చాల్సిన వీఆర్వో... పోలీసుల ముందే బాధితుడి చెంప పగల కొట్టడం వివాదానికి దారి తీసింది. అజిత్ సింగ్ నగర్ షాదీ ఖానా రోడ్డు 58వ డివిజన్ వరదలు వచ్చినప్పుడు నుంచి ఆహారం, మంచినీరు అందలేదని సచివాలయం 259 వార్డు విఆర్ఓ పి.విజయలక్ష్మిని స్థానికులు నిలదీశారు. దీంతో ఆమె కనీసం సమాధానం చెప్పకుండా దుర్భాషలాడుతూ పోలీసు సిబ్బంది ముందే వరద బాధితుడిపై చేయి చేసుకుంది. బాధితులకు నచ్చ చెప్పాల్సిన విఆర్వో ఇలా సహనం కోల్పోవడం విమర్శలకు తావిస్తోంది. తక్షణమే ఆమెపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుకుంటూ బాధితులు అక్కడే ఆందోళనకు దిగారు. ఆమె వైఖరిపై స్థానికులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విజయలక్ష్మికి షోకాజు నోటీసు

ప్రజాశక్తి - విజయవాడ : వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యల్లో నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యంతో వ్యవహరించి చినట్లు వచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో 259వ వార్డు సచివాలయం వీఆర్వో విజయలక్ష్మికి షోకాజు నోటీసు ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సోమవారం తెలిపారు. అజిత్ సింగ్నగర్, షాది ఖానా రోడ్ ప్రాంతంలో ఓ వ్యక్తిపై చేయిచేసుకున్నట్లు ఆరోపణలు నేపథ్యంలో షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలకు ఆపన్నహస్తం అందించడంలో ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో, నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ సృజన సూచించారు.

వరదలో సర్వస్వం కోల్పోయాం

వారాల స్వాతి, న్యూ ఆర్ఆర్ పేట

ప్రజాశక్తి-విజయవాడ : బుడమేరు వరదలో తమ సామాన్లు నీళ్లపాలయ్యాయని న్యూ ఆర్ఆర్పేటకు చెందిన వారాల స్వాతి కన్నీటిపర్యంతమయ్యారు. స్టౌవ్, రైస్ కుక్కర్ కూడా పాడైపోవడంతో కనీసం వంట చేసుకోడానికి అవకాశం లేకుండా పోయిందని వాపోయింది. విద్యుత్ వైర్లు కాలిపోవడంతో సరఫరా రావడంలేదని వివరించింది. ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేసింది.

కిల్లారపు రత్నం, రమేష్ రాజీవ్ నగర్

'మేము రాజీవ్ నగర్ సుందరయ్య నగర్ కరకట్ట వద్ద నివాసం ఉంటున్నాం. అక్కడ మునిగిపోయాం. న్యూ ఆర్ఆర్పేటలో స్వీట్ షాప్ పెట్టుకున్నాం, అదీ మునిగిపోయింది' అని రాజీవ్నగర్కు చెందిన కిల్లారపు తర్నం, రమేష్ దంపతులు వాపోయారు. 'ముగ్గురు ఆడపిల్లలు. బంగారం తాకట్టు పెట్టి అప్పుగా తీసుకున్న మొత్తంతో స్వీట్ షాప్ పెట్టాం. ప్రభుత్వం వారు కూరగాయలు అమ్ముతున్నారు, వాటిలో సగం కుళ్లిపోయి ఉంటున్నాయి. పాడైపోయిన ఆహారం ఇస్తున్నారు. ఎలా తినాలి, సరుకులు, ఒక వాటర్ బాటిల్ ఇస్తే ఉపయోగపడతాయి' అని వారు పేర్కొన్నారు.

బుడమేరు పరివాహక ప్రాంతాల్లో అప్రమత్తం

ప్రజాశక్తి-విజయవాడ: బుడమేరు పరివాహక ప్రాంతాల్లో లోతట్టు ప్రదేశాలలో నివసిస్తున్న ప్రజలు వరద ముంపు ఉండటం వల్ల వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలిరావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఆదేశాలు జారీ చేశారు. పరివాహక ప్రాంతంలో నిరంతరాయంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో, భారీ వర్షపాతం అంచనా వేసినందున, బుడమేరు నదికి ఎప్పుడైనా ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని, గుణదల, సింగనగర్ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

మైనింగ్ యజమాని నిర్లక్ష్యంతో పంట పొలాలు మునక

ప్రజాశక్తి - ఏ.కొండూరు : మైనింగ్ క్వారీ తెల్ల (పలుకు రాళ్ళు) యజమాని నిర్లక్ష్యానికి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు వరద ముంపుకి గురి అయిన సంఘటన కంభంపాడు గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. తమ పంట పొలాలు వరద ముంపు కి కారణమైన అపర్ణ మైనింగ్ కంపెనీ యజమానిపై తగు చర్యలు తీసుకోవాలని సోమవారం కంభంపాడు గ్రామానికి చెందిన రైతులు రైతు సంఘం నాయకులతో కలిసి ఏ కొండూరు డిప్యూటీ తాహసిల్దార్ నందకుమార్కు వినతిపత్రం అందజేశారు. మైనింగ్ కంపెనీ యజమాని కంభంపాడు సమీపానమున్న చెరువు అలుగునుండి నీళ్ల వెళ్లే కాలవను పూడ్చివేసి తను ఇష్టానుసారంగా వ్యవహరించారని ఆయన నిర్లక్ష్యానికి తమ పంట పొలాలు అలుగువాగుకు ఐదు చోట్ల గండిపడి వరి పొలాలు కోతకు గురి అయ్యి మాట వేసినట్లు రైతులు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు పి.ఆనందరావు రైతులు ఆర్.నగేష్ టి.కృష్ణ టి. సుందరయ్య పి .సత్యం పి.రామకృష్ణ అర్.లక్ష్మణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - గంపలగూడెం : అందరికీ అందుబాటులో ఉంటూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేడా సురేష్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టారు. యువజన కాంగ్రెస్ నాయకుడిగా, లగాయత్తు రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శిగా తదితర బాధ్యతలు నిర్వర్తించారు.

యువకుడి ప్రాణం తీసిన ఈత పందెం

ప్రజాశక్తి- నందిగామ : రూ. 2 వేల రూపాయిల కోసం నంది గామ మున్నేటిలో ఈత పందానికి దిగిన యువ కుడు మత్యువాత పడ్డారు.

యువకుడి కోసం గాలిస్తున్న దృశ్యం

వివరాల ప్రకారం నందిగామ పాత హరిజన వాడకు చెందిన మాడుగుల గోపి చంద్ (చంటి) (22),తండ్రి సల్మాన్ రాజు మరియు స్నేహితుడు పి రోశయ్య లు సోమవారం సాయంత్రం ఆటోలో నందిగామ మునేరు పెద్ద బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. మునేటిలో ఈత ఒడ్డుకు ఎవరు ముందు చేరుకుంటే వారు రూ.2 వేల రూపాయలు ఇచ్చేలా ఒప్పందం చేసుకుని మునేటి బ్రిడ్జి పై నుండి ఉదతంగా ప్రవహిస్తున్న మున్నేటిలో దూకారు. అరగంట సేపు ఈత కొట్టి ఒడ్డున చేరుతుండగా, గోపిచంద్ ఈత కొట్ట లేక మునేటిలో కొట్టుకు పోయాడు. రోశయ్య ఒడ్డుకు చేరాడు.రెవెన్యూ, మున్సిపల్, పోలీసులు అధికారులు సంఘటన ప్రదేశానికి చేరుకుని గోపి చంద్ (చంటి) కోసం వెతుకులాట ప్రారంభించారు. సాయంత్రం గోపి చంద్ మృతదేహం లభించింది. రోశయ్యను పోలీసులు అరెస్టు చేసి నందిగామ స్టేషనుకు తరలించారు. హరిజన వాడలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పంటలు పొలాలు పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను సిపిఎం నాయకులు బర్రె లెనిన్, బోకినాల రాము, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ రాజేశ్వరరావు అధికారులతో కలిసి సోమవారం పంట పొలాలు పరిశీలించారు. దెబ్బతిన్న పంటలు మొత్తం నమోదు చేయాలని అధికారులను కోరారు. రోజుల తరబడి పంటలు నీటిలో నానడం వల్ల పూర్తిగా రైతులు నష్టపోయారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, వీఆర్వో, టిడిపి పార్టీ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వరద తగ్గుముఖం : ఎంపిడిఓ

ప్రజాశక్తి-ఉంగుటూరు : వరద ప్రవాహం తగ్గుముఖం పట్టిందని ఎంపీడీవో జీఎస్వి శేషగిరిరావు అన్నారు. సోమవారం మండలంలోని ముంపు గ్రామాలను తమ సిబ్బందితో కలిసి పర్యటించిన శేషగిరిరావు మీడియాతో మాట్లాడుతూ తుపాను కారణంగా మండలంలోని వెల్దిపాడు, ఎలుకపాడు,ఆముదాలపల్లి, కొయ్యగూరపాడు, ఆత్కూరు, పెద్దఆవుటపల్లి, వేంపాడు, తరిగొప్పల గ్రామాలలో వరద బాధితులకు పునరావాసం ఏర్పాటు చేశామన్నారు.

వైద్య సిబ్బంది సైనికుల్లా పనిచేయాలి : మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : వరద ప్రభావిత ప్రాంతాల్లో సేవలందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సైనికుల్లా పనిచేయాలని ఆ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. 190 ఉచిత వైద్య శిబిరాల్ని ఏర్పాటు చేశామని, లక్ష మందికి పైగా బాధితులు ఈ శిబిరాల్ని సందర్శించారన్నారు. సోమవారం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, సూపర్‌వైజర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణా శిబిరంలో మంత్రి మాట్లాడారు. వరద పీడిత ప్రాంతాల్లో నాలుగు రోజుల పాటు ఇంటింటి సర్వే చేసేందుకు ఇప్పటికే 150 బందాలు రంగంలోకి దిగాయన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాల్లో దాదాపు 5003 మంది జ్వరాలకు చికిత్స పొందారన్నారు. లార్వాల నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ ను చేపట్టామన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ మాట్లాడుతూ నీరు పూర్తిగా లేని 88 వార్డు సచివాలయాల్లో శిక్షణ పొందిన 330 మంది సిబ్బంది 11వ తేదీ నుండి దోమల లార్వాల నిర్మూలనలో పాల్గొంటారన్నారు. రోజుకు 100 ఇళ్లు చొప్పున తీసుకుని వారం రోజుల్లోగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామనీ చెప్పారు. ఉచిత వైద్య శిబిరాలు ఈ నెల 15 వరకు పనిచేస్తాయన్నారు. విజయవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి, సెకండరీ హెల్త్ జాయింట్ కమీషనర్ టి.రమేష్ కిషోర్ పాల్గొన్నారు.

విష జ్వరాలతో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - విజయవాడ, ఇబ్రహీంపట్నం : వరదల నేపథ్యంలో ప్రబలిన విష జ్వరాలతో ఎన్‌టిఆర్ జిల్లాలో ఇద్దరు మరణించారు. విజయవాడ రాజరాజేశ్వరిపేటకు చెందిన బాలిక రొట్టా తన్విత (3), మండల కేంద్రమైన ఇబ్రహీంపట్నంలో బాలుడు పాలపర్తి జాన్‌వెస్లి (12) మృతిచెందారు. జాన్ వెస్లీ ఐదు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నాడు. వైద్య సిబ్బంది గ్రామంలో ఇంటింటికీ వెళ్లి క్షేమ సమాచారం తెలుసుకొని మందులు ఇస్తున్నా జ్వరం తీవ్రతతో మరణించాడు. రోజురోజుకూ ప్రబలుతున్న విష జ్వరాలతో కొండపల్లి 24వ డివిజన్ భీమరాజు గుట్ట ప్రాంత వాసులు బెంబేలెత్తిపోతున్నారు. ఇప్పటికే 20 మంది వరకు జ్వరాలతో బాధపడుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాజరాజేశ్వరిపేటలో మృతిచెందిన తన్విత మృతదేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు సందర్శించారు. కుటుంబ సభ్యులను సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తన్విత మృతదేహాన్ని సందర్శిస్తున్న బాబూరావు

అన్నదానం, ఇతర సేవా కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ :

వరద బాధితులకు అన్నదానంతో పాటు ఇతర సేవా కార్యక్రమాలను సిపిఎం, ప్రజాసంఘాలు పలు సెంటర్లకు విస్తరించాయి. కొత్తగా మరో మూడు అన్నదానం కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. సింగ్‌నగర్ ప్రాంతంలోని కృష్ణా హొటల్ సెంటర్, వాంబేకాలనీ, రాజరాజేశ్వరిపేట (ఆర్ఆర్‌పేట) ప్రాంతాల్లో అన్నదానం కేంద్రాలను సిపిఎం, ప్రజాసంఘాల నేతలు, కార్యకర్తలు సోమవారం కొత్తగా ప్రారంభించారు. గత మూడు రోజుల నుంచి పైపుల రోడ్డు సెంటర్‌లో సిపిఎం, ప్రజాసంఘాలు అన్నదానం కేంద్రాన్ని నిరాఘాటంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఉదయం టిఫన్, మధ్యాహ్నం, రాత్రికి భోజనం వడ్డిస్తున్నారు. నాలుగు కేంద్రాల్లో పెద్ద ఎత్తున వరద బాధితులతో పాటు పోలీసులు, ఎన్‌డిఆర్ఎఫ్, ఇతర ఉద్యోగులు సైతం వచ్చి అన్నం తినిపోతూ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కండ్రిక సెంటర్‌లో కూడా బిస్కెట్స్, టీ, కాఫీ బాధితులకు ఇచ్చారు. ఆయా సెంటర్లలో కొత్తగా ఏర్పాటు చేసిన అన్నదానం కేంద్రాలను సిపిఎంరాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, ఎన్‌టిఆర్‌జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు దోనేపూడి కాశీనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సిపిఎం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వరద బాధితులకు భోజనం ఏర్పాటు, ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. పేరుకుపోయిన శానిటేషన్ కార్యక్రమాన్ని కూడా యువజన సంఘం, విద్యార్థి సంఘాల నేతలు పెద్ద ఎత్తున నిర్వహిస్తు న్నారన్నారు. ముందుకు వచ్చిన పలువురు దాతల సాయంతో భోజనం ఏర్పాటు చేయడంతోపాటు బిస్కెట్లు, పాలు, మంచినీరు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, నాయకులు టి ప్రవీణ్, ఎం సోమేశ్వరరావు, ఎం శ్రీనివాసరావు, బాబూరావు, వై సుబ్బారావు, సిపిఎం నాయకులు, ఐద్వా నాయకులు కె సరోజ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.ప్రసన్నకుమార్, ఎ.అశోక్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర, జిల్లా నాయకులు సిహెచ్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సహాయం

- ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 15 లక్షల విరాళం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తీవ్రమైన వరద కారణంగా సర్వస్వం కోల్పోయిన ప్రజలను ఆదుకునేందుకు సిద్ధార్థ వైద్య కళాశాల పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. వరద బాధితుల సహాయార్థం సిద్ధార్థ మెడికల్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అల్యూమినీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.15 లక్షల విరాళాన్ని అందజేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావులతో కలిసి సోమవారం ఉదయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసిన అల్యూమినీ ప్రతినిధులు.. రూ.15 లక్షల చెక్కును అందించారు. మొత్తం కుటుంబానికి అవసరమైనవి అందజేశామన్నారు. సిద్ధార్థ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల అల్యూమినీ ప్రెసిడెంట్, సెక్రటరీలు డాక్టర్ సూరపనేని శ్రీనివాస్, డాక్టర్ నలమాటి అమ్మన్న ఈ సందర్భంగా మాట్లాడారు. వచ్చే రెండు రోజుల్లో మరో 1500 మందికి రిలీఫ్ కిట్లను అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వాసుపత్రికి అనుబంధంగా త్వరలోనే బ్లడ్ బ్యాంకును ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ మెడికల్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అల్యూమినీ జాయింట్ సెక్రటరీ డాక్టర్ వరప్రసాద్, మహిళా ప్రతినిధి డాక్టర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

పాము కాటు కు వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలంలోని జీళ్ళకుంట గ్రామానికి చెందిన ధారావతు రాజు ఆదివారం సాయంత్రం పాము కాటుకు గురై మృతి చెందినట్లు కుమారుడు రవి తెలిపాడు. వివరాల ప్రకారం రాజు ఆదివారం ఉదయం పొలం పనుల నిమిత్తం వెళ్ళి సాయంత్రానికి ఇంటికి తిరిగి రావకపోవడంతో అనుమానం వచ్చి కుమారుడు రవి పొలం వెళ్లి చూడగా తండ్రి విగత జీవిగా పడి ఉన్నాడు. తక్షణమే తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తన తండ్రిని తరలించగా అక్కడి వైద్యులు రాజు పాము కాటుకు గురై మరణించిన విషయాన్ని ధ్రువీకరించారు. కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎ.కొండూరు ఎస్ఐ చల్లా కృష్ణ తెలిపారు. పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతదేహాన్ని కుటుంబం సభ్యులకు అందజేశారు.

అను హాస్పిటల్స్‌లో అత్యాధునిక చికిత్స

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : అత్యాధునిక వైద్య సేవలను ప్రజలం దరికీ అందించాలనే లక్ష్యంతో కషి చేస్తోన్న అను హాస్పిటల్స్‌లో ఇటీవల అత్యంత సంక్లిష్టమైన, అరుదైన చికిత్సను నిర్వహించారు. సూర్యారావుపేటలోని అను హాస్పిటల్స్‌లో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి.రమేష్, ప్రముఖ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ ఎం.భవానీశంకర్ మాట్లాడుతూ 'ఒడిశా రాష్ట్రానికి చెందిన 55 ఏళ్ల వ్యక్తి కొంత కాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ ఆస్పత్రికి వచ్చారన్నారు. పరీక్షలు నిర్వహించి, గుండె నుంచి శరీర భాగాలకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన రక్తనాళం (అయోర్టా) ఉదర భాగంలో అసాధారణ స్థాయిలో ఉబ్బిపోయి ఉండడాన్ని గుర్తించామన్నారు. అత్యాధునిక ఇంటర్వెన్షనల్ రేడియాలజీ విభాగం ద్వారా రోగికి ఎండో వాస్క్యులర్ ఎన్యురిస్మల్ రిపేర్ అనే చికిత్సను నిర్వహించామన్నారు. అంతర్జాతీయ స్థాయి అత్యాధునిక వైద్య సదుపాయాలు, చికిత్సా విధానాలు అను హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్నాయని డాక్టర్ ఎం.భవానీ శంకర్ అన్నారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీదేవి, అనస్థీషియన్ డాక్టర్ వై. గోవర్ధని పాల్గొన్నారు.

స్కోడా స్లావియా మోంటే కార్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్కోడా ఆటో ఇండియా సరికొత్త స్లావియా మోంటే కార్లను విడుదల చేసినట్లు సంస్థ రీజనల్ ఇంఛార్జి హెచ్.ప్రభు కుమార్ తెలిపారు. నగరంలోని స్కోడా షోరూంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. స్పోర్ట్ థీమ్‌ను మరింత ముందుకు తీసుకువెళ్లి, కంపెనీ కుషాక్, స్లావియా లైనప్లో సరికొత్త స్పోర్టైన్ శ్రేణిని కూడా పరిచయం చేసిందన్నారు. ఈ కార్ల కోసం పాత్ బ్రేకింగ్ ఆఫర్‌ను ప్రకటించినట్లు తెలిపారు. కస్టమర్ల కోసం విలువ, ఎంపికను పెంచినట్లు తెలిపారు.

కృష్ణలంకలో పార్థసారథి పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి సోమవారం విజయవాడ, కష్ణలంకలోని 21వార్డు ఆర్చ్ వీధి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి.. బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ చర్యలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై ప్రజలు సంతప్తి వ్యక్తం చేశారు.

అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : బుడమేరుకు పూర్తిస్థాయిలో గండ్లు పూడ్చివేత ఫలితంగా లీకేజీ తగ్గింది. బుడమేరు కు వస్తున్న వరద ఉధృతిపై ఎప్పటికప్పుడు అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్షిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో సమన్వయం చేసుకుంటూ పనులు మరింత వేగవంతం అయ్యేలా లోకేష్ చర్యలు చేపట్టారు. దీంతో గండ్లు పడిన చోట 500 క్యూసెక్కుల నుండి 200 క్యూసెక్కుల కు సీపేజ్ లీకేజీ తగ్గింది. జియో మెంబ్రేన్ షీట్ వినియోగం సంపూర్ణంగా లీకేజ్ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

నిత్యావసరాలు అందలేదని బాధితుల ఆవేదన

ప్రజాశక్తి, వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 48వ డివిజన్లో ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ జరగలేదని వరద బాధిత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొరంగం రోడ్డు, టిఎంహెచ్ఎస్ స్కూల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న బాధితులైన తమకు నిత్యావసర సరుకుల వ్యాన్లు రాలేదని, ఇంతవరకూ సరకులు అందలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలరా హాస్పిటల్ వద్దనే నిత్యావసర సరుకులు పంపిణీ జరుగుతుందని అంటున్నారు. సొరంగం రోడ్డు, టీఎంహెచ్ఐ స్కూల్ రోడ్డు, ఈద్గా మహల్ రోడ్డు ఇటువైపుగా ఎవరు సరుకులు పంపిణీ చేయడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమ ప్రాంతంలో కూడా నిత్యావసరరాలు పంపిణీ చేయాలని బాధిత ప్రజలు కోరుతున్నారు.

'బాధితులకు విరాళాలివ్వండి'

విజయవాడ : గతంలో ఎన్నడూ లేని విధంగా వరదల వల్ల విజయవాడ నదీతీర ప్రజలు ముంపునకు గురయ్యారని ఈ సమయంలో బాధితులకు విరాళాలిచ్చేందుకు ముందుకు రావాలని ఎంబివికె ట్రస్టు చైర్మన్ పి.మధు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. లక్షలాది ఇళ్ళు నీళ్లలో మునిగిపోయాయని పది రోజులైనా వేలాది గృహాల్లో నీరు బయటకు పోలేదని తెలిపారు. బట్టలు, ఎలక్ట్రిక్ వస్తువులు, ఆహార దినుసులు సర్వస్వం కోల్పోయారని పేర్కొన్నారు. ఎం.బి. విజ్ఞాన కేంద్రం సహాయక చర్యలు చేపట్టిందని, అక్కడే వండించి ఆహార పంపిణీ చేస్తోందని తెలిపారు. 2020, 2021 సంవత్సరాలలో కరోనా వచ్చిన సమయంలో ఐసోలేషన్ కేంద్రాలు ద్వారా సేవలు అందించిందని తెలిపారు. విరాళాలు ఇవ్వదలచిన వారు అకౌంట్ 37665461532 కు మాకినేని బసవ పెన్నయ్య విజ్ఞాన కేంద్రం అనే పేరుమీద పంపాలని తెలిపారు. ఐఎఫ్ఎస్ కోడ్ : ఎస్‌బిఐఎన్0020343 (కరెంటు అకౌంట్), పాన్ నెంబర్ ఎఎడిటిఎమ్8426ఎఫ్, జిఎస్‌టి నెంబర్ : 37 ఎఎడిటిఎమ్8426ఎఫ్ఐజెడ్ఎఫ్ కు పంపాలని తెలిపారు.

సహాయక చర్యల్లో రోటరీ మిడ్ టౌన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

నగరాన్ని చుట్టుముట్టిన వరద ప్రజలను అంతలాకుతలం చేస్తోంది. వారం రోజులుగా ఎనిమిది అడుగుల నీటిలో, తిండి లేక, తాగడానికి నీళ్ల లేక, విద్యుత్ కూడా లేక చిమ్మ చీకటిలో గడుపుతున్న ప్రజలకు ప్రభుత్వం శక్తి వంచన లేకుండా ఎంతో సహాయ చర్యలు చేపడుతోంది. అయినా పూర్తిగా ప్రజలకు చాలడం లేదు. ఈ నేపథ్యంలో విజయవాడ మిడ్ టౌన్ రోటరీ క్లబ్ పడవలతోను, ట్రాక్టర్ల తోనూ సభ్యులైన యువకుల అండతో ఎంతో సేవ చేస్తోంది. సింగ్‌నగర్, పాయకాపురం, కబేలా సెంటర్, భవాని పురం, స్వాతి రోడ్, ఎక్కడ అవసరమైతే అక్కడ యుద్ధ ప్రాతిపదికన సేవలందిస్తున్నారు. 10 లక్షల రూపాయల మేర సహాయ చర్యలకు ఖర్చు చేశారు. రెండు రోజుల పాటు ఆహారాన్ని, పాలు, దుప్పట్లు, తాగునీరు అందించారు. బ్లీచింగ్ చల్లారు. ఈ సహాయక చర్యల్లో, మిడ్‌టౌన్ అధ్యక్షులు గుడిపాటి కిషోర్, కార్యదర్శి సుందర్ రెడ్డి, సలహా దారులు యడ్ల పార్థ సారథి, వై. స్వరూప, క్రిష్, తదితరులు పాల్గొంటున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.